తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
16 ఆగస్టు 2025
సంపుటి : 362
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- భారత రైతులను దెబ్బతీసే ఏ చర్యలకైనా అడ్డుగోడగా ఉంటా

## ఆపరేషన్ సిందూర్‌తో
# పాక్‌ను దెబ్బతీసాం

మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన


**ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,
రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. -మిగతా 2 లో









## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

**వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే**

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా -మిగతా 2 లో

## సంక్షేమానికి కేరాఫ్
# కాంగ్రెస్ పాలన

**ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత**



- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

**3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం**

హైదరాబాద్,
సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే -మిగతా 2 లో








## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్,
శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, -మిగతా 2 లో



## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

శ్రీనగర్,
జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల -మిగతా 2 లో

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

- రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్



హైదరాబాద్,
తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో -మిగతా 2 లో

## రాహుల్‌కు కనీస అవగాహన లేదు



- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,
ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. -మిగతా 2 లో

## అర్హులైన ప్రతి ఒక్కరికీ
# రేషన్ కార్డుల పంపిణీ

- హామీల అమలుతో పాటు సంక్షేమం
- ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం
- సిద్ధిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం




సిద్దిపేట
ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. -మిగతా 2 లో

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

(మొదటి తరువాయి)

కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ–డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు–న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

(మొదటి తరువాయి)

ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

(మొదటి తరువాయి)

గురించి ఆరా తీసినట్లు– చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు–కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు– దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు– అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

(మొదటి తరువాయి)

మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి తరువాయి)

ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు–న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ– ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

(మొదటి తరువాయి)

ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు– కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు– వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు– ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు– కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు– చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు.భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు– వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ–పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు– రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు–బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు– చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు– వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ–డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు– సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం.

## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

(మొదటి తరువాయి)

అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు– గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ–లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

ఎడిటర్ : దత్తం వాదరాజా జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు







**-నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**-జర్నలిస్టుల సమస్యలు,సంక్షేమాభివృద్ధి యూనియన్ బాధ్యత**
**-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**
**-ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు15(తరంగాలు) ఖమ్మం :**
సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దని,దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం,ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా,ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి లు అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.జై జవాన్,జై కిసాన్,బోలో స్వాతంత్ర్య భారత్ కి జే'నినాదాలతో జర్నలిస్టులు'జన గణ మన'గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి,యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి,టిఎస్ చక్రవర్తి,మందుల ఉపేందర్,దుంపల భాస్కర్,ఆడెపు ఉపేందర్,కలువకొలను హరీష్ రాజు,మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం,పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,కోశాధికారి బిక్కి గోపి,సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్,కరీష అశోక్,నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్,కొనుగంటి గోవింద్, మందా మోహన్,వల్లూరి సంతోష్ కుమార్, పొన్నెబోయిన పానకాలరావు,నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్,దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి,నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు,ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్,ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి, బొల్లెపోగు అప్పారావు,ే ంపాక యాదగిరి, అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్,ఎబి న్యూస్ శ్రీను,జెట్టి రోజా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అందుకు నిరంతర కృషి జరుగుతోంది**
**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**
**క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు15(తరంగాలు)**
ఖమ్మం: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా ఎన్నికలకు ముందు



ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 2లక్షల రుణ మాఫీ, రైతు భరోసా,ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాల సరఫరా,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఉచిత విద్యుత్తు,విద్యార్థి, యువజనుల వికాసానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
కేంద్ర ప్రభుత్వం తీరు మారాలి.. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ.. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి,కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ.. అటు నుంచి సహకారం కరువైందని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీరు మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి,మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,కాంగ్రెస్ నేతలు కొత్తా సీతారాములు,బెల్లం శ్రీనివాస్,దీపక్ చౌదరి,కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, ప్రతిభా రెడ్డి,పలువురు కార్పొరేటర్లు,టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ,ఇమామ్ భాయ్,అనుబంధ సంఘాల బాధ్యులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పలుచోట్ల వేడుకలకు హాజరు: పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో,కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో, నూతన బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# నేటి స్వాతంత్ర్య సంబురం వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలి**
**-ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయం ప్రతి ఒక్క అధికారి పనిచేయాలి**
**-కలెక్టర్ క్యాంపు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు15(తరంగాలు) ఖమ్మం:**
వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం ఎంతో మంది త్యాగాలతో స్వాతంత్ర్యం సాధించుకున్నామని,ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా అధికారులు,సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం జుబ్లీపురాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో,జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అంతకుముందు కలెక్టర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాగణంలోని గాంధీజీ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,జాతీయ



పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...నేటి స్వాతంత్ర్య సంబురం వెలకట్టలేని వీరుల త్యాగాల రూపమని,అలుపెరుగని పోరాటాల ఫలితమని అన్నారు.బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి దేశ విముక్తి కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా,డిప్యూటీ జడ్పీ సీఈవో నాగ పద్మజ,పీఆర్ ఎస్ఇ వెంకటరెడ్డి, పీఆర్ డిఇ మహేష్ బాబు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ బాధితుడికి పరామర్శించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు (15,తరంగాలు):**
మండలంలోని వడ్డెగూడెంకు చెందిన తటికాయల భాస్కర్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారు నివాసానికి వెళ్లి భాస్కర్ ని పరామర్శించిన, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.బాధితుడికి తీవ్ర స్థాయిలో కరెంట్ షాక్ తగలడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతుకున్న వారికి ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి పిల్లకి చదువులకి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య ,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రేడపాక రాజ్ కుమార్ ,గ్రామశాఖ అధ్యక్షులు నీలం రాజయ్య,మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ ,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ ,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ ,సీనియర్ నాయకులు సాల్మాన్ ,తటికయాల యాకయ్య,సుమలత , తాటికొండ సంపత్ ,యువ నాయకులు ముక్త అలి,నిలంశేఖర్,ఏజాజ్,అఖిల్,రమేష్,తటికాయాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు**



**నల్లబెల్లి, ఆగస్టు 15, తరంగాలు:**
నల్లబెల్లి కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఆగస్టు 15 శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ ముప్పు కృష్ణ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు డాక్టర్ ఆచార్య, మండల వ్యవసాయ కార్యాలయంపై వ్యవసాయ అధికారి రజిత, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గోవర్ధన్



జెండా ఆవిష్కరణ చేసి పోలీస్ సిబ్బంది నీ శాలువాతో సత్కరించడం జరిగింది. దళిత మేద శక్తి ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు బొట్ల పవన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిట్యాల తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ లో కార్యాలయం సారంగపాణి జాతీయ జెండా ను ఆవిష్కరించారు.పలు గ్రామాలలో ఆయా ప్రభుత్వ కార్యాలయలలో ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించినారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలుపల్లె పల్లెల్లో రెపరెపలాడిన జాతీయ జెండా..



**రఘునాథపల్లి,15(తరంగాలు న్యూస్)**
79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది స్థానిక సిఐ కార్యాలయం వద్ద సిఐ ఎడబెల్లిశ్రీనివాస్ రెడ్డి ఎస్సై నరేష్ యాదవ్ తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ పనికిషోర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేశారు.స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలకేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది వివిధ గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ బిఆర్ఎస్ మండల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండా ఎక్కడ చూసినా రెపరెపలాడింది.ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డులను అందజేశారు...

## ఉత్తమ సేవలకు అవార్డులు... అవార్డులు మరింత బాధ్యతను పెంచాయి

-సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడబెల్లి శ్రీనివాస్ రెడ్డి



**రఘునాథపల్లి,15(తరంగాలు న్యూస్)**
పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 79స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఉత్తమ అవార్డులకు అందజేశారు జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి తనదైన శైలిలో పోలీసు శాఖలో సేవలు అందించడంతోపాటు సైబర్ నేరాలను అరికట్టేందుకు కృషి చేసినందుకు అవార్డును అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తనకు అవార్డు రావడానికి తమ సిబ్బంది సహకరించిందని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టకంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందని ఆయన తెలిపారు...

## ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 15, (తరంగాలు) :**
మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను పుష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్ రెడ్డి, మండల పరిషత్ లో ఎంపీడీవో సుమన్,పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్ చరణ్ నాయక్, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బలరామస్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్
ప్రస్తుత నీటి నిల్వ,ఇన్ ఫ్లో,ఔట్ ఫ్లో,తదితర అంశాలపై ఆరా




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు 15(తరంగాలు) ఖమ్మం:**
పాలేరు రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్ పాలేరు రిజర్వాయర్ ను శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాలేరు రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ,ఇన్ ఫ్లో ఎంత,ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత, వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు,రెవెన్యూ ,పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఈ.ఎం.వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# కల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ





-కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం -కేజీ కేఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య
-అనంతరం మల్లమ్మ కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత

**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 15, తరంగాలు:**
కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంగపురపు వెంకన్న మాతృమూర్తి గంగపురపు మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి మల్లమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య మాట్లాడుతూ. కేసముద్రం మండలం లో గత 15 ఏళ్ళు గా ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం,ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,చీర స్వామి, మోడెం రాజు,వెంకన్న, గంధసిరి యాకాంబ్రం, కామ గాని సారయ్య, గంధసిరి బుచ్చి రాములు,బబ్బురు వెంకటమల్లు, బొమ్మగాని ఎల్లయ్య, గంధం వెంకన్న,గంధం శీను,బబ్బురు శీను, గంధసిరి స్వామి, సాంబయ్య,కందాల రమేష్,శ్రీకాంత్,గంధం వెంకటాద్రి, ఆకుల రంగయ్య,గంధం వెంకన్న, మారగాని యాకాంబ్రం,లింగాల రవి,షేక్ అజిత్, మోడం హర్షిత్,షేక్ సద్దాం,షేక్ ముజాహిద్,హరీష్, పూలమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల త్యాగఫలం స్వాతంత్ర దినోత్సవం

-భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం..
-భారతీయతను బలంగా మార్చుకున్నది నేటితరం....
-భరత జాతి గౌరాన్ని పెంచేలా పని చేద్దాం.. మువ్వెన్నెలజెండా ను సగౌరవంగా ఎగరేద్దాం..
-ఎమ్మెల్యే డా మురళీ నాయక్.



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.15, తరంగాలు:**
దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ,దేశానికి తలమానికంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీర్చిదిద్దుకునే మహా యజ్ఞంలో ప్రజలంతా కలిసి రావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు మరియు మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.పరాయి పాలన నుంచి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి 79 ఏళ్లు గడిపోయాయనిపేర్కొన్నారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను ఎమ్మెల్యే డా మురళీ నాయక్, స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు.ఎందరో యోధులు, మేధావులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ విశిష్టత. ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఈ ప్రత్యేకతను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తూ.. సోదరభావంతో మెలుగుదాం. దేశ ఐక్యతను ఇనుమడింపజేద్దాం.భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం. భారతీయతను బలంగా మార్చుకున్నది నేటితరం. భరత జాతి గౌరాన్ని పెంచేలా పని చేద్దాం.మువ్వెన్నెలజెండా ను సగౌరవం ఎగరేద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొబెల్ మోడల్ హైస్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




- ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్ వరుణ్



**గణపురం ఆగస్టు 15 తరంగాలు:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని ప్రొఫైల్ మోడల్ హైస్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ లాదెళ్ల కృష్ణ జెండా ఆవిష్కరణ చేసి ఆకాశంలోకి పావురాలను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణ మొత్తం ఉత్సాహంగా స్వాతంత్ర సమరయోధులకు నినాదాలు చేస్తూ జోహార్లు అర్పిస్తూ కేరింతలు కొడుతూ కోలాహాలంగా మారిపోయింది. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, పేరెంట్స్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ ఆనాటి మహానుభావుల త్యాగఫలం వల్ల ఈరోజు మనం స్వాతంత్రం సిద్ధించుకొని 79 సంవత్సరాలు అయిందని అభివృద్ధి పథంలో ప్రపంచంలోనే ముందుకు సాగిపోతున్నాము కాబట్టి విద్యార్థులు కూడా కష్టపడి చదివి భవిష్యత్తులో దేశానికి ప్రపంచానికి మనం పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థులు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను కట్టుబాట్లను అలవర్చుకొని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు అలాగే మీరు చైతన్యవంతులై దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కోరారు అనంతరం మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనకు ఎందరో మహానుభావుల త్యాగఫలం వల్ల ఈరోజు మనం ఇలా ఉండటానికి ఆనాటి త్యాగ మూర్తుల కష్టం కావున భవిష్యత్తులో పిల్లలందరూ బాగా చదివి దేశానికి సేవ మరియు అభివృద్ధి చేయాలని కోరారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**-రెపరెపలాడుతున్న మూడు రంగుల జెండా**
**-స్వాతంత్ర్య సంబరం.. ఎందరో త్యాగవీరుల త్యాగఫలం**
**-మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణలు**

**మహబూబాబాద్,ప్రతినిధి కేసముద్రం ఆగస్టు. 15,తరంగాలు:** కేసముద్రం మండల వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలనుపురస్కరించుకొని ఘనంగా జాతీయ జెండాలను ఆవిష్కరణలు చేశారు. ఈ మేరకు కేసముద్రం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి .వివేక్, ఎంపీడీవో కార్యాలయంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజ్,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గంట సంజీవరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మురళీధర్ రాజ్ ,రైతు వేదిక ఎదుట మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న, మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరి జాతీయ జెండా



ఆవిష్కరణలు గావించారు. నేటి మన స్వాతంత్ర్య సంబరం ఎందరో త్యాగ వీరుల త్యాగఫలం అని




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి ఆర్ఐ లు మజీద్ ,సౌజన్య ,సెర్ప్ ఏపియం కృష్ణమూర్తి, ఏపీవో ఎడ్ల యాకాంబరం,రెవిన్యూశాఖ,మండల పరిషత్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తర్నికల్ తండా ప్రజలకు ఇచ్చినమాట నిలబెట్టుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.





**కల్వకుర్తి.ఆగస్టు 15 తరంగాలు ప్రతినిధి** 1.50.000 రూపాయలతో ఐక్యత ఫౌండేషన్ రక్షిత త్రాగునీటి శుద్ధికేంద్రాల ఏర్పాటుకు కృషిసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.కల్వకుర్తి పట్టణంలోని తర్నికల్ తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిసహకారంతో1,50,000మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు .కల్వకుర్తి మండలంతర్నికల్. తండాలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్. సి.ఓ. ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండాలో గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు.రక్షిత త్రాగునీటికై ఐక్యత ఫౌండేషన్ సహకారంతో1,50,000 ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిచేతులమీదుగా ప్రారంభించడం జరిగింది, ఈసందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేస్తూ,తర్నికల్ తండాప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటిని అందించడం జరిగిందని,ప్రతి తండాలో కూడా ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సమస్య ఉందని,ఫ్లోరైడ్ నీటి వలనదీర్ఘకాలికసమస్యలబారినపడుతున్నారని,నా లక్ష్యం ప్రతి మారుమూల తండాలో ఫ్లోరైడ్. సమస్యను అధిగమించేందుకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత రక్షిత త్రాగునీటి వాటర్ ప్లాంట్లనుఏర్పాటు చేస్తున్నామని,మా ఈ ప్రయత్నం ప్రతి తండాను,ప్రతి గ్రామాన్ని పూర్తిగా ఫ్లోరైడ్ రహితంగా మార్చే ప్రయత్నంగా ముందుకు వెళ్తామని తెలియజేస్తూ,ఎ అలాగే తండాలో నిర్మాణంలో నూతన దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.స్థానిక నాయకులు,తండా వాసులు మాట్లాడుతూఇచ్చిన హామీ మేరకు మా తండాకు సురక్షితమైన త్రాగునీటిని అందించి,మా తండాను ఆరోగ్యవంతమైన తండగా తీర్చిదిద్దేందుకు తోడ్పాటునుఅందిస్తూ,నిర్మాణంలో ఉన్న దేవాలయానికి సహకారానికి ముందుకొచ్చి అన్ని రకాలుగా తండా అభివృద్ధికి గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ, సీనియర్ నాయకులు పవన కుమార్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు సోమ్లు నాయక్,రాజు నాయక్,దీప్ల నాయక్ లు,యువజన కాంగ్రెస్ నాయకులురాజు నాయక్, గోపాల్,చిన్నా, వినోద్,గణేష్,మునియా, తులసి రామ్,ప్రవీణ్, వినోద్,పవన్, ఆనంద్,రవీందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావికాస్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**పాలేరు ఆర్సీ ,15ఆగష్టు (తరంగాలు)** మహనీయుల త్యాగ ఫలితమే భారతదేశ స్వాతంత్ర్యమని ప్రధానోపాధ్యాయురాలు ధార సోనియా డేనియల్ అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ధార సోనియా డేనియల్ జాతీయ జెండాను ఆవిష్కరించి,జెండా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రాణత్యాగం చేసిన మహానుభావుల గురించి విద్యార్థులకు వివరించారు. త్యాగధనుల పోరాట ఫలితమే నేటి మన ఈ స్వేచ్ఛకు కారణమని,అలాంటి మహానుభావులను చిరకాలం స్మరించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో పలువురు విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణలో




అలరించారు. కార్యక్రమ ఆధ్యాంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాల యాజమాన్యం చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దార చంద్ర శేఖర్,ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, వెంకటరమణ, ఉషారాణి, సునీత,ఉషశ్రీ, అశ్విని, సాత్విక, రమణ, సిబ్బంది ఉపేందర్,కుమార్, నాగు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ..



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం ,ఆగస్టు.15, తరంగాలు:** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేసముద్రం మండలం బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ ఏఎంసీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ , మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి , బీఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ , కముటం శ్రీను , పిఏసిఎస్ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి సట్ల వెంకన్న , సట్ల శీను , ముత్యాల శివకుమార్,తరాల సంపత్, నల్ల కిరణ్, బానోత్ వెంకన్న నాయక్ , మాజీ సర్పంచ్ ఎనుముల ప్రభాకర్ , గొట్టం లక్ష్మణ్, శుభస్, నర్సింగం వెంకన్న, రమేష్, బానోత్ తారాసింగ్,బానోత్ శంకర్ నాయక్, ధరావత్ బీమా, వంగల అశోక్,కుమార స్వామి, సిరికొండ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డా. రామచంద్రునాయక్



**మహబూబాబాద్ , ప్రతినిధి, ఆగస్టు 15,తరంగాలు :** 79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు



**జఫర్గడ్ ప్రతినిధి,, ఆగస్టు 15, (తరంగాలు):** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జనగామజిల్లా లో జరిగిన కార్యక్రమంలో జఫర్గడ్ మండలం నుండి ఉత్తమ ప్రతిభ చూపించిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీద గా ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగింది. ప్రశంసా పత్రం తీసుకున్న వారిలో ఎంపీఓ సి హెచ్.సుమన్, గాదె. ప్రశాంత్ తిమ్మంపేట, పంచాయతి కార్యదర్శి. మలిపెద్ది. రవి రఘునాథపల్లి పంచాయతి కార్యదర్శి . ఎన్. సమర శేఖర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ మండల ప్రజా పరిషత్ జఫర్గడ్, గాదె. వెంకన్న ఎంపీడబ్ల్యూ తిమ్మంపేట తదితరులు ఉన్నారు.

## బొల్లికుంటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖిలా వరంగల్, ఆగస్టు 15(తరంగాలు):** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం17వ డివిజన్ బొల్లికుంటలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) జాతీయ పతావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఉండాలి..





- -పాలేరు జలాశయాన్ని సందర్శించిన
- -అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి..
- - ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాల ఆరా..
- - పాల్గొన్న ఎస్ఈ మంగళంపూడి, డీఈ రత్నకుమారి.

**పాలేరు ఆర్సీ,15 ఆగస్టు ( తరంగాలు) :** నీటిపారుదల శాఖ అధికారులు అంతా అప్రమత్తంగా ఉండి సంబంధిత గ్రామాల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్, నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి, ఏఈ శేఖర్ లతో పాలేరు జలాశయాన్ని సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. జలాశయానికి ప్రస్తుతం వస్తున్న ఫ్లో ఎంత...? బయటికి వస్తున్న ఫ్లో ఎంత తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆ విధంగా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఎక్కడ ప్రాణనష్టం, పశునష్టం జరగకుండా చూడాలన్నారు. చేపల వేటకోసం మత్స్యకారులు జలాశయంలోకి వెళ్లకుండా చూడాలన్నారు. అత్యవసర సమయాలలో ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నంబర్లు, పోలీస్ అధికారుల నంబర్లు ఉపయోగించుకుని సహాయం పొందాలన్నారు. అనంతరం ఎస్ఈ మంగళంపూడి మాట్లాడుతూ ప్రస్తుతం నీటి ప్రవాహం నిలకడగా కొనసాగుతుందని తెలిపారు. ఎంత మొత్తంలో వస్తుందో అదేమొత్తం బయటికి వదులుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తో పాటు ఎస్ఈ మంగళంపూడి, డీఈ రత్నకుమారి, ఏఈ శేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 15, (తరంగాలు):** ప్రాథమిక వ్యవసాయసహకార మండలి లిమిట్ నందు ఫాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు జెండా ఎగరవేయడం జరిగింది.అలాగే మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నబోయిన బిక్షపతి, మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ మొగిలిపాక నర్సింగం, సేవాలాల్ జిల్లా నాయకుడు మామిడాల సోమనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్,జఫర్గడ్డ గ్రామ శాఖ అధ్యక్షులు కే సారంగం, వడ్డే గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్,టౌన్ అధ్యక్షులు సత్యనారాయణ,మాజీ ఎంపిపి lu మాజీ ఎంపీటిసి లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## జాతీయ జెండా ఆవిష్కరించిన అల్లం నాగేశ్వర్ రావు



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 15, తరంగాలు :** 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గాంధీ సెంటర్ నందు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు .అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం,గాంధీ సెంటర్,కాంగ్రెస్ పార్టీ,అంబేద్కర్ సెంటర్, డిసిసిబి బ్యాంక్ నందు జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత. యువత దేశ భవిష్యత్తు, వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

## ఉత్తమ హెూంగార్డుగా ఆకుల భాస్కర్

-స్వాతంత్ర దినోత్సవ వేడుకలలోభాగంగా అవార్డుల ప్రదానం



**గణపురం, ఆగస్టు 15 తరంగాలు:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈరోజు జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ట్రైకార్ సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్ మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు . ఈ సందర్భంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు కనబరిచిన వారికి ప్రశంస పత్రాల అవార్డు కార్యక్రమం లొభాగంగా గణపురం మండల కేంద్రానికి చెందిన ఆకుల.భాస్కర్ కు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ హెూంగార్డుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.

## శ్రీ వివేకావర్ధిని లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**మహబూబాబాద్, ప్రతినిధి,కేసముద్రం, ఆగస్టు. 15,తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన విన్యాసాలు, పిరమిడ్లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**తలకొండపల్లి, ఆగస్టు 15 తరంగాలుప్రతినిధి,** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకోరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డొకోరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత.యువత దేశ భవిష్యత్తు, వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

## ఘనంగా నేటి నుండి రెండు రోజుల పాటు..

కేసముద్రం హాజ్రత్ జాన్పాక్ అమిరోద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు



**మహబూబాబాద్ ప్రతినిధి,కేసముద్రం, ఆగస్టు. 15,తరంగాలు:** హబుబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రంలోనీ హజ్రత్ జాన్పాక్ అమీరోద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుండి ఘనంగా ప్రారంభం అవుతున్నాయి. ఈ దర్గా ముజాఫర్ లుగా షేక్ సర్వర్, షేక్ కరీంల ఆధ్వర్యంలో నేడు జరుగనున్న ఉర్సు ఉత్సవాళ్ళో (16 శనివారం) రాత్రి: 8-00 గం. లకు పూర్వం నుండి ఈ సందల్ (గంధం) వరంగల్ వారు మహ్మద్ ఆసీఫ్ అలీ, జిలానీ, ఫాఇమ్ము తీసుకోని వచ్చిన సందల్ (గంధం) ఉరేగింపుగా బయలుదేరి, రాత్రి 1-00 గం.కు దర్గాను చేరుకుం టుంది. అనంతరం ఖవాలి కార్యక్రమంనిర్వహించబడును. అదేవిదంగా తేది 17 ఆదివారం ఉర్సు(ఫాతియా) నిర్వహించ బడును. మధ్యాహ్నం 12-30 గం.లకు మహఅన్నదాన కార్యక్రమం ఉంటుంది. కాగా ఈ ఉర్సు ఉత్సవాలకు సూదురా ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్, ఆదిలాబాద్, జనగామ, ఆలేరు, నల్గొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం నుండి వేలాది భక్తులు వచ్చి సందర్శించుకొని మొక్కలు తీర్చు కుంటారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము. 99510 73909 ఈ నంబర్ ను సంప్రదించండి.


## బిజెపి జిల్లా కార్యదర్శిగా జిట్టబోయిన సాంబయ్య



**గణపురం ఆగస్టు 15తరంగాలు:** భూపాలపల్లి జిల్లా బీజేపీ నూతన కమిటీలను ప్రకటించింది.జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి కమిటీలను ప్రకటించారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ్ చందర్రావు ఆదేశాలతో నూతన కమిటీని ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. గణపురం మండలానికి చెందిన జిట్టబోయిన సాంబయ్యను జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు. జిల్లా నూతన కమిటీలో స్థానం పొందిన సాంబయ్య రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ పరామర్శ





**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 15, (తరంగాలు )** :మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని సింగపురం ఇమ్మానీయేల్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జఫర్గడ్ మండలానికి చెందిన మృతులు మంగలపల్లి ఐలయ్య, మాదరాజు నాగరాజులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు కంటికి రెప్పలు కాపాడుకుంటామని అన్నారు. వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య ,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్ , మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి నారగొని పద్మ ,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు నీలం రాజయ్య ,మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ ,మండల అధికార ప్రతినిధి ముక్తార్ ఆలీ,చీల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి , సీనియర్ నాయకులు సాల్మాన్ ,తాటికొండ సంపత్ ,సుమలత ,యూత్ నాయకులు ప్రతీష్ ,నీలం శేఖర్,ఎజాజ్,అఖిల్,రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**-త్రివర్ణ పథకాన్ని ఎగరవేసిన ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, హెచ్ఎం జయ.**

**చెన్నారావుపేట, ఆగస్టు15,తరంగాలు:** మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం జయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి పిల్లలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరోమహానుభావుల త్యాగఫలం వలన శుక్రవారం మనము స్వతంత్రంగా జీవించగలుగుతున్నాం వారి త్యాగఫలం మరువలేనిది స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మనము స్వతంత్ర కోసం అమరులైన ప్రతి స్వతంత్రం సమరయోధుల గురించి తెలుసుకొని మనము కూడా మన కోసం కాకుండా దేశం కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. దేశంలో అన్ని పండుగల కన్నా జనవరి 26 ఆగస్టు 15 అనే పండుగలే పెద్దయని తెలియజేశారు. ఆగస్టు 15 జరిగే జెండా కార్యక్రమము దాని యొక్క చరిత్ర












దానికోసం అహర్నిశలు కృషిచేసిన స్వతంత్ర సమరయోధుల గురించి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులుతెలుసుకొని ప్రతిరోజు ప్రార్ధన సమయంలో తెలియజేయాలనిపిలుపునిచ్చారు ఉప్పరపల్లి ప్రైమరీ స్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మంచాల రమేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తరువాత మాట్లాడుతూ. ఢిల్లీ ఎర్రకోట పై నిబంధనల మేరకు దేశ ప్రధానమంత్రి ముప్వేనల జెండా ఆవిష్కరిస్తారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ముఖ్యమంత్రి జాతీయ పథకాన్ని ఎవరు వేస్తారు ఎగరవేస్తారు అలాగే ఆయా ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నతాధికారులు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరిస్తారు అయితే సామాన్య ప్రజలు సైతం జాతీయ పతాక ఆవిష్కరణలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో. సంతోష్ కుమార్ పిన్నింటి బాలాజీ రావు ఉదయ్ కుమార్ సిహెచ్ మాధవి మొగిలి మాధవి వర్ధిల్లి సతీష్ కుమార్ వాయమా ఉపాధ్యాయురాలు వీరఘోని సప్న రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ జి.జాహేద్ క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరా వేద ప్రకాష్ . ఓం ప్రకాష్ . కొమురయ్య .సంధ్య. ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు. గ్రామపెద్దలుమరియు ఆయమ్మలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగికి ఉత్తమ అవార్డు



**సంగెం ఆగస్టు 15(తరంగాలు )** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఏ ఎల్ ఎం దేవేందర మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలోని ఏ ఎల్ ఎం గా విధులు నిర్వహిస్తున్న ధారావత్ దేవేందర్ నాయక్ 79 వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నీజాతిపరుడిగా ఏ ఈ/ఆప్/ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు ఈ శుభ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ నాతోటి ఉద్యోగులందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు దీంతో ఉద్యోగ వృత్తి పట్ల నామీద మరింత బాధ్యత పెరిగింది, మరిన్ని మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. మీ అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు, నేను తెలంగాణ ఉద్యమకారుడిగా ఈ అవార్డుని తెలంగాణ అమరవీరులకు అంకితం చేస్తున్నాను అని అన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన
# మండల అధ్యక్షులు సిద్దన రమేష్

**చెన్నారావుపేట,ఆగస్టు 15, (తరంగాలు)** జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకుంటున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు... అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనందరికీ శుభ పర్వదినం మన దేశ అస్థిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ రోజని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ మండల




ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్ చేవ్వ వెంకన్న కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్ మాజీ సర్పంచ్ భద్రు నాయక్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ కుమార్ నాయకులు బొంత శ్రీను కుండే కుమారస్వామి జయేందర్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్ ననుమాస వీరస్వామి నర్సింహ నాయక్ కనకమల్లు ఈర్యా నాయక్ హనుమ నాయక్ కంచె ప్రభాకర్ నర్సు నాయక్ మహేందర్ అబ్బులు రవి నాయక్ రాజేందర్ నాయక్ సతీష్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ తోట రాము చిట్టె రవి ప్రతాప్ రెడ్డి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ మేకల నర్సయ్య మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహులు ననుమాస కర్నాకర్ మెంతుల రమేష్ చిట్టె లింగయ్య చిప్ప లక్ష్మణ్ వెంకటేశ్వర్లు రాజేందర్ మధు బొంత సారయ్య కందిక సునీల్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి మోహన్ రెడ్డి మల్లయ్య పరకాల కొమురయ్య చిప్ప ఈశ్వర్ కంది కట్టరెడ్డి కన్నం సందీప్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు వినోద్ సాయికుమార్ బండి దిలీప్ రఘు తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ జెండా ఎగరవేసిన అంబటి మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు. 15, తరంగాలు:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం లో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి ఈ స్వాతంత్రం అని అన్నారు. ఆనాడు స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ పోరాటంలో అనేకమంది అమరులయ్యారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, జన్ను కట్టయ్య, వేల్పుగొండ ఏలియా,లింగాల నేతాజీ,లాకావత్ బాలు నాయక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చేతన్య రెడ్డి**



**చెన్నారావుపేట ఆగస్టు 15 (తరంగాలు)** చెన్నారావుపేట గ్రామంకొనసవాడలో 79వస్వతంత్రదినోత్సవవేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ స్వతంత్రదినోత్సవంలోభాగంగా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి స్వతంత్రాన్ని పొందడానికి ఎందరో త్యాగాల ఫలితమే ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం. భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం, న్యాయాన్ని పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. మన భారత గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించడానికి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం స్వేచ్ఛకు చిహ్నం ఇందులో భాగంగానే ఆగస్టు 15 ను స్వతంత్ర దినోత్సవంగాఘనంగాజరుపుకుంటున్నాం. ఇది మన పండుగ మన భారతీయుల పండుగ అంటూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల రాజు, ఉపేందర్ రాయి రేకుల శ్రీకాంత్, అడుప ప్రదీప్, వడ్లకొండ శ్రీకాంత్, అరవింద్,రాఖీ, కార్తిక్, నవీన్, యకయ్య, అడుప గణేష్, రాకం యశ్వంత్, విక్రమ్, రాజు,,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర దినోత్సవం..

**ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు-వట్టె.తిరుపతి రెడ్డి**






**చెన్నారావుపేట ఆగస్టు 15 (తరంగాలు)** అమరుల త్యాగాల ఫలితమే ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువట్టె.
తిరుపతిరెడ్డిఅన్నారు. శుక్రవారం ఉప్పరపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వస్వాతంత్ర్యదినోత్సవవేడుకల సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి జాతీయజెండా ఆవిష్కరణ. చేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మనందరికీ శుభ పర్వదినం మన దేశ అస్థిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన శుక్రవారందేశ చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ రోజని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీస్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు.గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరించిన పంచాయతీ సెక్రటరీ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలు రోగాల బారిన పడకుండా ఇంటి ఆవరణలో శుభ్రంగా ఉంచుకోవాలని ఎల్లవేళ ప్రజలు ఆయుఆరోగ్యాలతోపాడిపంటలతోసంతోషంగా.ఉండాలనికోరారు.ఈకార్యక్రమం లోమండలఉపాధ్యక్షులుపెరుమాండ్ల .మల్లారెడ్డి, చెన్నారావుపేట మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులుఅందె.వెంకటేశ్వర్లు, బల్గురి.న నరేందర్ రెడ్డి, గుళ్ళపల్లి. ఐలయ్య, గుళ్ళపల్లి.రమేష్. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఆశ వర్కర్లు. అంగన్వాడీ టీచర్లు. గ్రామపంచాయతీసిబ్బంది. తదితరులు. పాల్గొన్నారు.

## మురిసిన మువ్వన్నెల జెండా...




**పాలేరు ఆర్సీ, 15ఆగస్టు ( తరంగాలు) :** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 79సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలవ్యాప్తంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈవో, సెర్ప్, ఉపాధిహామీ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయజెండా ఎగురవేశారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాంచంద్రరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యపోరాటంలో ఎందరో త్యాగాలు చేయడంమూలాన మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని తెలిపారు. ఆంగ్లేయుల పాలనలో అణగారిపోయిన ప్రజలంతా స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశవ్యాప్తంగా జరుపుకునే పండుగ స్వాతంత్ర్యదినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమాలలో మండలం కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఉత్తమ అధికారిణిగా ఏవో రామడుగు వాణి..

**– కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం**



**పాలేరు ఆర్సీ,15 ఆగస్టు ( తరంగాలు) :** . . కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణిగా విధుల నిర్వర్తిస్తున్న రామడుగు వాణి ఉత్తమ అధికారిణిగా ఎంపికై ప్రశంసాపత్రం అందుకున్నారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నుంచి ఈ సేవా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి వాణి మాట్లాడుతూ ఉత్తమ ప్రశంసా పత్రం మరింత బాధ్యతను పెంచిందన్నారు. మండలవ్యాప్తంగా రైతులందరినీ సమన్వయం చేసుకుంటూ, అవకాశం ఉన్నంతమేరకు రైతుసేవలోనే కొనసాగుతున్నందున ప్రభుత్వం గుర్తించి ఈ గౌరవాన్ని అందించిందన్నారు. ఈ గౌరవం మరింత బాధ్యతను, ఇంకా విధినిర్వహణలో చేయాల్సిన సేవా తత్పరతను పెంచిందని అన్నారు. మండలరైతులకు రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తానని ఏవో తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**గణపురం, ఆగస్టు 15 తరంగాలు:** గణపురం మండల కేంద్రంలో గురువారం అనారోగ్యంతో మృతి చెందిన ఎలుక పెల్లి సాంబలక్ష్మి కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు.భర్త పిల్లలు ఎవరూ లేకపోవడంతో అనాధగా అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి సాంబలక్ష్మి దహన సంస్కరాల నిర్వహణ కోసం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి సాంబలక్ష్మి మేనకోడలు బోట్ల స్వప్న సతీష్ లకు రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ కోడెపాక అనిల్ కొడెపాక శంకర్ మల్యాల రమేష్ మైనార్టీ మండల నాయకుడు ఎండి సైదులు ఎండి మౌల మల్యాల సౌడలి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**గణపురం ఆగస్టు 15 తరంగాలు:** మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గణపురం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కర్ణాకర్ రావు, తహసిల్దార్ కార్యాలయంలో మధురకవి సత్యనారాయణ స్వామి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటరమణ, పి.హెచ్.సిలో డాక్టర్ అల్లూరి అనూష, పశు వైద్యశాలలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఐలయ్య, మండల సమాఖ్య లో ఏపిఎం ఇమామ్,లు జెండా లుఆవిష్కరించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య, వివిధ పార్టీల నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి, ఆగస్టు 15,తరంగాలు :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు భూపాలపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది మన పూర్వీకుల త్యాగాల ఫలితం. ఈ రోజు మనం అనుభవిస్తున్నామని స్వేచ్ఛ, అభివృద్ధి, ప్రజాస్వామ్యం అన్నీ వారి పోరాటాల వల్లే సాధ్యమయ్యాయని ఈ తరం యువత దేశ అభివృద్ధిలో చురుకుగా పాల్గొని, స్వాతంత్ర్య స్ఫూర్తిని నిలబెట్టాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబిలో గ్రామీణ మహిళలు

**ఖమ్మం, ఆగస్టు 15,తరంగాలు:** గ్రామీణ మహిళలు రోజురోజుకు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి రోజుకు దిగజారుతుంది. వ్యవసాయం అనారోగ్యం పిల్లల చదువులు శుభకార్యాలు ఇలా ప్రతిదానికి అప్పు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఫలితంగా మహిళలు శారీరకంగా మానసికంగా తీవ్రమైన వేదన అనుభవిస్తున్నారు. తమకున్న అప్పులను తీర్చడం కోసం మహిళలకు అవకాశం ఉన్న ప్రతి చోట అప్పులు చేస్తు ఆర్థిక సంక్షోభంలో కూరుకపోతున్నారు. డ్వాక్రా సంఘాలలో అప్పుల దగ్గర నుంచి వారాలు,గిరి గిరిలు ప్రైవేట్ బ్యాంకుల్లో బంగారం,ఇళ్ళు ఇళ్ళ స్థలాల తాకట్టు తోపాటు గ్రామాల్లో అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. అప్పు తీర్చేందుకు మరో దగ్గర అప్పు చేయడంతో వడ్డీలకు వడ్డీలు తలకు మించిన భారమవుతున్నాయి.ఇంటి వంట పనులు పిల్లల ఆలనా పాలన చూస్తున్న మహిళలు వివిధ వృత్తులు రంగాలలో రాణిస్తున్నారు.వ్యవసాయ కార్మికులుగా,పరిశ్రమలలో కూలీలు ఇలా వివిధ రంగాలలో కార్మికులుగా పనిచేస్తున్నారు.పట్టణ ప్రాంతాల కంటే వివిధ వృత్తుల్లో ఉన్న మహిళలు సంఖ్య గ్రామీణ ప్రాంతంలో అధికం. వ్యవసాయ పైన ఆధారపడే మహిళలు నూటికి సుమారు 70 శాతం ఉన్నారు. మహిళలు వివిధ వృత్తుల్లో (1).వ్యవసాయ రంగంలో కూలీలుగా (2) ఇంట్లో వంట పనులు,ఇంటి పనులు,పిల్లల్ని కనటం,పిల్లల పోషణ, భర్త యోగక్షేమాలు చూడటం,బట్టలు ఇంటి శుభ్రత వచ్చే వాళ్ళకి పోయే వాళ్లకి చుట్టాలకు మంచి చెడులు చూడటం,ఇంకా పాడి పరిశ్రమపనులు చూడటం,ఇలా అనేక రకాలైన పనులు చూడటం మహిళల పైన ప్రత్యేకమైనటువంటి బాధ్యతలు ఉంటాయి.(3)మరి కొందరు మహిళలు గ్రామ ప్రాంతాల నుంచి పట్నాలలో ధనవంతుల ఇళ్లల్లో నెలల వారీగా ఇంటి పనులు వంట పనులు ఇండ్ల శుభ్రత పనులు వారి బట్టలు ఉతకటం ఇంకా కొన్ని పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారు.మరికొందరు మెజార్టీ గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి పనికి ఆహార పథకం కింద పనికి పోతారు.వీరికి వారం వారం డబ్బులు అర కరో వచ్చినా కూడా రోజుకి 100,150 రూపాయలే వస్తది (4)మరికొందరు మహిళలు గ్రానైట్ ఫ్యాక్టరీల్లో రాళ్ళ పాలీసు పనులు చేస్తూ ఉంటారు.(5)మరి కొందరు మహిళలు కూరగాయలు పండ్లు ఇతర వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తూ ఉంటారు.(6)మరి కొందరు మహిళలు పిల్లల చదువుల కోసం పట్నాలు పోయి పనులు చేసుకుంటూ పిల్లల్ని చదివించుకుంటూ జీవనం కొనసాగిస్తారు.కొందరు మహిళలు పట్నంలో సుతారి పనులకు అడ్డా మీద వచ్చి పనులకు వెళ్తారు.మరి కొందరు మహిళలు ట్రాక్టర్ కూలీలుగా మట్టి తోలకాలకు పోతారు.(7)కొందరు మహిళలు మట్టి పనులకు కొత్త ఇంటికి పునాదులు తీయటం రాళ్ళు వేయడం నీళ్లు పట్టటం ఈ పనులన్నీ చేస్తూ పట్నాలలో జీవనం సాగిస్తారు.కొందరు మహిళలకు భర్తలు లేకపోవచ్చు కొందరికి ఉండవచ్చు అయినా కూడా వీళ్ళందరూ పనులు చేసుకోవాల్సిందే ఎక్కువ గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరక్క పనులు దొరికినా కూడా డబ్బు సరిపోక కొందరు,ఎందుకంటే ప్రతి మహిళకు కూడా అప్పులు కుప్పలు కుప్పలుగా ఉన్నవి.ఎక్కువ శాతం మహిళలు ఆత్మగౌరవం కోసం కష్టపడాల్సిన పరిస్థితి వస్తున్నది ఎందుకంటే మహిళలకు గ్రామీణప్రాంతంలో అప్పులు ఎక్కువగా ఉంటాయి.అప్పులు అంటే డ్వాక్రా మహిళలు ప్రతినెల 3000 రూపాయల నుంచి 6000 రూపాయల వరికి కట్టాలి.ఇవే కాకుండా వారం వారం డబ్బులు కట్టేవి వేరే ఉంటాయి.గిరి గిరి అప్పులు వేరే ఉంటాయి.ఇవేకాకుండా మైక్రో ఫైనాన్స్, ఇవేకాకుండా కొద్దో గొప్పో ఉన్న బంగారం తాకట్టు పెట్టుకోవడం,కొందరికి ఫైనాన్సు వడ్డీలు కూడా ఉంటది. భూమి,ఇంటి కాగితాలు బ్యాంకుల్లో పెట్టుకోవడం ఇవే కాకుండా కొందరికి వివిధ రకాల బ్యాంక్ ల్లో అప్పులు ఉంటాయి.1992 తర్వాత గ్రామీణ మహిళలు అప్పుల్లోకి నెట్టబడ్డారు. నరసింహారావు ప్రధానమంత్రి అయిన తర్వాత1991 తర్వాత అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు



(ప్రపంచీకరణ)ఇతర దేశాల నుంచి 1400 రకాల సరుకులు దిగుమతి అయిన తర్వాత దేశంలో సరుకుల కొనుగోలు సరుకుల ఆకర్షణ మనకు అవసరం లేకపోయినా కొనేటట్లుగా పెట్టుబడిదారులు సరుకుని తయారుచేసి కొనేటట్లుగా వాళ్లే ప్రచారం చేసి ,కొనేటట్లుగా ఆకర్షణని సృష్టించారనేది గుర్తుపెట్టుకోవాలి.మనకు బ్యాంకు అకౌంట్లు,కలరు టీవీలు 2000 సంవత్సరంలో సెల్ ఫోన్.వచ్చినయ్,వివేకాకుండా బట్టల్లో మార్పులు చెప్పుల్లో మార్పులు అనేక సంస్కృతిలో మార్పులు అన్ని ఆకర్షణ%శీ%గా సరుకులు వచ్చాయి.మనిషి జీవన విధానంలో మార్పులువీటితోపాటు భారతదేశంలో ఆనాడు కేంద్ర ప్రభుత్వం మైక్రో ఫైనాన్స్ ఇతర ఫైనాన్స్ లాంటి పెట్టుబడిదారులు దేశవ్యాప్తంగా వేలాదిమంది సంపన్నులు పెట్టుబడిదారులు తమ డబ్బుని ఫైనాన్స్ కి ఇచ్చుకునేటట్లుగా చట్టసభల్లో ఆమోదింప చేసుకొని గ్రామీణ ప్రాంతాలలో మహిళల వద్దకు వచ్చి ప్రతి గ్రామంలో గ్రూపులుగా మహిళల్ని చేసి ప్రతి గ్రూప్ కి ఒక లీడర్ ని చేసి ప్రతి మహిళకు పదివేల నుంచి అప్పు ఇచ్చేటట్లుగా అలవాటు చేశారు.ఆ డబ్బుని ప్రతి వారం వసూలు చేసుకునే వాళ్ళువివిధ రకాల ఫైనాన్స్ వాళ్ళు నిరుద్యోగులకు జీతాలు ఇచ్చి అప్పులు ఇస్తున్నారు.మహిళలు ఎందుకు ఆకర్షణ%శీ%గా గురై తమకు అవసరం లేని వస్తువులను కొనుక్కొని కొందరు,మరి కొందరు తమ కుటుంబాలు అవసరాల కోసం ఆరోగ్యాలు బాగాలేక కొందరు,తమ పిల్లలు చదువులకి కొందరు, మరి కొందరు అప్పులు తీసుకొని అప్పులకి అప్పు కట్టడం కోసం కొందరు,అప్పులు తీసుకోవడం మరి కొందరు,గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతంలో పనులు దొరకని సీజన్లో వారం.వారం. అప్పులు తీర్చుటకు మళ్లీఅప్పులు తీసుకోవడం,మరి కొందరు డ్వాక్రా మహిళలు నెల నెల కట్టే డబ్బులు పనులు లేక అప్పులు ఫైనాన్సు వడ్డీలకు తీసుకొని డ్వాక్రా అప్పులు కట్టేవాళ్ళు ఎక్కువమంది ఉంటారనేది మన సర్వేల్లో తేలింది.(8)ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వ్యవసాయ పనులు మగ వాళ్లకంటే అదనంగా పని చేస్తారు.ఉదాహరణకి ఉదయం 7 గంటలకి పనికి వెళ్తే సాయంత్రం ఐదు గంటల వరకు కలుపు తీస్తారు.భర్తలు చేనికి మందు కొడితే భార్య బిందెల తోటి నీళ్లు పోస్తుంది.భర్త అరకతో చేలో పాటు చేస్తే భార్య మట్టిలో మునిగిన మొక్కలు పైకి లేపుతుంది. వ్యవసాయ పనిలో కూడా మహిళలే ఎక్కువ శ్రమ పడతారు.చేలో మందు కట్టలు వేసేటప్పుడు కూడా భర్తతోపాటు మందు చల్లుతారు.పంటలకు నీళ్లు పెట్టేటప్పుడు భార్యలే ఎక్కువ నీళ్లు మలుపుతారు.ఇవే కాకుండా పండిన పంట కోసేటప్పుడు భర్తల కంటే భార్యలు ఎక్కువ శ్రమ పడతారు. ఉదయం చేని కిపోయి సాయంత్రం వరకి పత్తి తీస్తారు.మిరప తోట ఉన్నప్పుడు మిరపకాయలు మహిళాలే కోస్తారు.వరి కోసేటప్పుడు మహిళలు కోస్తారు.ఈ రకంగా పెసలు,మినుములు,మొక్కజొన్నలు,కందులు,వరి నారు పీకటం,నాట్లు వేయటం,వరి కోతకు వచ్చినప్పుడు మహిళలే కోస్తారు.పూర్తిగా మహిళలే చేస్తారు.ఇలా ప్రతి పంట ను మహిళలు మాత్రమే సాగులో కీలకమైన శ్రమ పాత్రను పొయిస్తారు.(9)ముఖ్యంగా మహిళలు వ్యవసాయ కాకుండా సాయంత్రం వ్యవసాయ పనుల నుంచి ఇంటికి వెళ్ళాక నైట్ 10:30 గంటల వరకు ఇంటి పని అంటే ఇండ్లు ఊడ్చుకోవడం,వంట పాత్రలు శుభ్రం చేసుకోవడం,కూర కూరగాయలు సరుకులు కొట్టు వద్దకు పోయి కోనక్కొచుకొని వంట చేయడం పిల్లలకి భోజనాలు పెట్టుకొని అందరిబట్టలు ఉతుక్కోవటం,ఈ రకంగా మహిళలు ఉదయం ఐదు గంటలకు లేచి రాత్రి పడుకునే వరికు 10:30 గంటలు వారికి అంటే దాదాపు ప్రతిరోజు మహిళలు 17:00 గంటలు ఇంటి పనులు వ్యవసాయ పనులు గ్రామీణ మహిళలు చేస్తారనేది గుర్తుపెట్టుకోవాలి.

(10)ముఖ్యంగా మహిళలు శ్రమ పడడానికి కారణం ఈ ఆర్థిక బాధలు.ఈ బాధల నుంచి బయటపడడానికి ఇప్పుడు అప్పులు ఇచ్చే వారాలు వాళ్ల కావచ్చు.గిరి గిరి వాళ్ల కావచ్చు. మైక్రో ఫైనాన్స్ వాళ్ళు కావచ్చు. డాక్రా మహిళల అప్పులు కావచ్చు,ప్రధానంగా ఈ అప్పులు గ్రామీణప్రాంతాలలో మహిళల తోటే ముడిపడి ఉంటాయి.ప్రతి గ్రామంలో కూడా మహిళలకు అప్పులు ఇస్తారు.మగవాళ్ళు అడిగితే దాదాపుగా ఇవ్వరు.ఎందుకంటే మహిళలు ఆత్మగౌరవంతోటి శ్రమ చేసి అప్పులు వాడతారు.అప్పిచ్చినవాడు ఉదయం ఐదున్నర గంటలకు ఇంటి ముందుకు వచ్చి బెల్లు కోడతాడు.ఆ మహిళకు తెలుసు ఈవారం పొద్దున్నే వస్తాడని ఆమె రెడీ చేసి అతను రాగానే పుస్తకం డబ్బులు ఆమె ఇస్తుంది. ఆ ఫైనాన్స్ డబ్బులు తీసుకొని ఆ పుస్తకంలో రాసి ఇచ్చి వెళ్ళిపోతాడు.ఇట్లా ప్రతి మహిళకు ప్రతి నెల పదివేల రూపాయలు వారికి అప్పు చెల్లించాలి.ఈ అప్పు కుటుంబ పోషణకు మరో నెలకు పదివేల రూపాయలు పైగా కావాలి.ఈ అప్పు చెల్లించుటకు మహిళలు అదనపు శ్రమ చేస్తారు.ఈ అప్పు చెల్లించే సందర్భంలో భార్య భర్తలకు కొన్ని సందర్భాలలో తీవ్రమైన గొడవలు జరుగుతుంటాయి.ఇద్దరు పని చేస్తేనే ఈ అప్పులు తీరుతాయని అప్పుతీసుకుంటారు. కానీ మగవాళ్ళు కొంతమంది కట్టరు.కుటుంబ అవసరానికి పిల్లల చదువులకి ఇంట్లో వస్తువులు కొనుక్కోవడానికి పిల్లల ఆరోగ్యానికి పెద్దలు ఆరోగ్యానికి కుటుంబ పోషణకు అనేక రకాలైన అవసరాలకు ఈ అప్పులు ముందుగానే తీసుకుంటారు.ఈ అప్పులు కట్టబోయే సరికి ఒక్కొక్క సందర్భ పనులు దొరక్క ఈ అప్పు తీర్చడానికి మరో అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ సమస్య కూడా మహిళలకే వస్తుంది.క్రమశిక్షణతో భార్య భర్తలు ఇద్దరు పనికెళ్తేనే ఈ అప్పులు తీరే పరిస్థితి ఉంటది.ఇలాంటి పరిస్థితుల్లో భార్య భర్తలు ఇద్దరు అనునియంగా ఐక్యతగాఉండి పని చేసుకుంటేనే ఈ అప్పుల నుంచి బయటపడటం కష్టమనేది మనం గుర్తుపెట్టుకోవాలి.ఈ ఆర్థిక బాధల నుంచి మహిళలు బయటపడటం ఎట్లా అనేది ఆలోచించాలి.మన దేశానికి స్వతంత్రం వచ్చాక మన రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 15 సార్లు అధికారంలోకి వచ్చారు.అధికార పార్టీ కానీ,ప్రతిపక్ష పార్టీలు అన్నీ మహిళల్ని కోటేశ్వరులని చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పి మహిళ ఓట్ల తోటి అధికారంలోకి వచ్చి వాళ్ళు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా వాళ్ళనే మోసం చేస్తూ వస్తున్నారు.అరో కరో ఆకర్షణ ఏమైనా ఒకటి రెండు మహిళలకు సంబంధించిన వాగ్దానాలు ఫ్రీ బస్సు,వీటివల్ల మహిళల మౌలికమైన బాధలు అనేవి తీర వనేది ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి.అధికారంలోకి వచ్చిన వాళ్ల కుటుంబాలని వాళ్ల సంపదనే పెంచుకుంటూ లక్షల కోట్ల ఆస్తుల్ని కూడబెట్టుకోవటం రాష్ట్రంలో పెద్దపెద్ద కాంట్రాక్టర్ల ఆస్తులు,ఆ పార్టీల ముఖ్య నాయకుల ఆస్తులు పెంచుకోవడానికి ఈ ప్రభుత్వాలు ఉపయోగపడుతునాయి తప్ప మహిళల్ని వాళ్ళ బాధల్ని వాళ్ళ అప్పుల నుంచి బయటపడేసే

పరిస్థితులు ఏ ప్రభుత్వానికి లేవు అనేది ఈ 75సంవత్సరాల కాలమంతా వాళ్ల బూటకపు వాగ్దానాలు మనకు రుజువుగా ఉన్నాయనేది గుర్తుపెట్టుకోవాలి.ఈ ప్రభుత్వాలకి మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళా పేరుతో ఉన్న డ్వాక్రా అప్పులన్నీ ఇతర బ్యాంక్ అప్పులన్నీ ఫైనాన్స్ అప్పులన్నీ ప్రైవేటు అప్పులన్నీ ప్రభుత్వమే తీర్చాలి.అప్పుడే మహిళలు ఆత్మగౌరవంతోటి,ఆరోగ్యంగా బతకగలుగుతారు. తన కుటుంబాన్ని పిల్లలను బతికించుకొగలుగుతారు.ప్రభుత్వాలపైన మహిళలకు నమ్మకం అనేది అప్పుడే పెరిగింది అనేది ప్రభుత్వాలు గుర్తుపెట్టుకోవాలి. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.కె ఖాసిం

# చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**–త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేసిన ఎమ్మార్వో ఎండి ఆబిద్ ఆలీ**

**చెన్నారావుపేట ఆగస్టు 15 (తరంగాలు)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట ఎమ్మార్వో ఎండి అబిద్ ఆలీ త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి ప్రజలకు



స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రజని ఆర్ఐ లు రషీద్, మమత సీనియర్ అసిస్టెంట్ రవి జూనియర్ అసిస్టెంట్ అంజాత్, శ్రవణ్ ,రాజు,శోభ రికార్డ్ అసిస్టెంట్ శీను ,కోటి తదితరులు పాల్గొన్నారు.